తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి
ఆదివారం
19 అక్టోబర్ 2025
పేజీలు : 8
Follow :

# బంద్ ప్రశాంతం



వివరాలు లోపలి పేజీలో









బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ శనివారం చేపట్టిన రాష్ట్ర బంద్ సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రశాంతంగా ముగిసింది. వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, పలు సంఘాలు రాష్ట్ర బంద్‌కు మద్దతు ప్రకటించారు. విద్య, వ్యాపార, వాణిజ్య వర్గాలు బంద్ కు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల బిల్లును 9వ షెడ్యూల్ లో చేర్చాలని కోరారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. బంద్ నేపథ్యంలో అన్ని విద్యా సంస్థలకు సెలవు ప్రకటించారు. ఆర్టీసీ బస్సులు డిపోకే పరిమితం అయ్యాయి.

సూర్యాపేట జనంసాక్షి





## సంపూర్ణ కులగణనతో బిసిలకు న్యాయం చేసేందుకు కృషి

### బంద్ కు మద్దతుగా
### భారీ ర్యాలీ
### ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

సీఎం రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ల పిలుపుమేరకు బిసి బంద్ కు పూర్తి మద్దతు

వార్తా మెయిన్ పేజీలో





## వడ్ల కొనుగోలు వేగవంతం చేయాలి

### ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి




**భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 17 (జనంసాక్షి):** మూడు రోజుల్లో రైతులకు డబ్బులు చెల్లింపు చేస్తామని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం భూదాన్ పోచంపల్లి మండల కేంద్రంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వం వడ్ల కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయడానికి కట్టుబడి ఉందని అన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయలేని విధంగా నిరంతర రివ్యూలు నిర్వహిస్తూ

మిగతా 2లో

## పార్క్ కాదండోయ్..
## పి.ఏ.పల్లి సబ్ మార్కెట్ యార్డ్..!

- పట్టించుకోని మార్కెటింగ్ శాఖ అధికారులు
- మార్కెట్ స్థల పూర్తిగా పిచ్చి మొక్కలతో దర్శనమిస్తున్న వైనం





**పి.ఏ.పల్లి,అక్టోబర్ 18 (జనంసాక్షి):** చూపరులకు పచ్చని గడ్డి,పిచ్చి మొక్కలతో ఆహ్లాదకరమైన పార్కుల దర్శనమిస్తుంది పి.ఏ.పల్లి సబ్ మార్కెట్ యార్డ్. వివరాలకెళ్తే పి.ఏ.పల్లి మండల కేంద్రంలో ఐదు ఎకరాల స్థలంలో రైతుల కొరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మార్కెట్ యార్డ్ ను నిర్మించింది. కానీ అదే సబ్ మార్కెట్ యాడ్ నేడు శిథిలావస్థకు చేరి

మిగతా 2లో



# టేకులపల్లిలో బీసీ సంఘాల రాష్ట్ర బంద్ విజయవంతం

**టేకులపల్లి, అక్టోబర్ 18 (జనంసాక్షి):**
42% రిజర్వేషన్ల సాధన కోసం బీసీ సంఘాలు రాష్ట్ర బంద్ చేపట్టాయి. టేకులపల్లి మండలంలో శనివారం ఉదయం నుంచే సాయంత్రం వరకు సంపూర్ణంగా బందు నిర్వహించి విజయవంతం చేశారు. బీసీ సంఘాల బందుకు అధికార, ప్రతిపక్ష పార్టీ నాయకులతోపాటు బిజెపి, కమ్యూనిస్టు పార్టీల నాయకులు పూర్తిగా మద్దతునిచ్చాయి. అఖిలపక్షం నాయకులందరూ కలిసి మండల కేంద్రంలోని బోడు రోడ్డు సెంటర్లో బందులో భాగంగా రోడ్డుపై బైఠాయించారు. మెడికల్ షాపులు, అంబులెన్సులు వంటి అత్యవసర సేవలు మినహా పూర్తిగా బందుకు సహకరించారు. 42 శాతం రిజర్వేషన్ కోరుతూ బీసీ సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ కార్యక్రమం టేకులపల్లి మండల కేంద్రంలో విజయవంతం చేయడానికి నిత్యం దుమ్మెత్తి పోసుకునే అధికార ప్రతిపక్షం పార్టీ నాయకులు బీసీల దెబ్బకు అన్ని రాజకీయ పార్టీలు బంద్ లో పాల్గొని, ప్రధాన రహదారిపై బయటాయించి,భారీ ర్యాలీ నిర్వహించడం విశేషం. బీసీ రిజర్వేషన్లు ప్రకటించేంతవరకు జరిగే పోరాటంలో అన్ని రాజకీయ పార్టీలకు చిత్తశుద్ధి ఉంటుందో లేదో వేచి చూద్దాం...

# తెలంగాణ బంద్ కు బీసీ విద్యార్థి సంఘం




**ఖమ్మం, (జనంసాక్షి):**
తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం రాకేష్ దత్త ఆధ్వర్యంలో ఖమ్మం లో రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన రాష్ట్ర బంద్ ప్రశాంతం గా ముగిసింది .ఈ సందర్బంగా రాకేష్ దత్త, సంఘం నాయకులు తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం జెండాలు, కండువాలు ధరించి ఖమ్మం లోని ముఖ్య ప్రాంతాల్లో ప్రార్యటిస్తూ బంద్ ను సమీక్షించారు. బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేసి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని కేంద్రాన్ని కోరుతూ ఖమ్మం పాత బస్టాండ్ సమీపం లో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాకేష్ దత్త మయూరి సెంటర్ నుంచి మొద లై పాత బస్టాండ్ , జెట్.పి సెంటర్ , వైరా రోడ్, ఇల్లందు క్రాస్ రోడ్ , రోటరీ నగర్ , శ్రీ శ్రీ సర్కిల్ ప్రాంతాల్లో పర్యటించి బందు ను సమీక్షిస్తూ బీసీల హక్కుల కోసం వ్యాపారులు స్వచ్చందంగా బంద్ చేసి సహకరించాలని విజ్ఞప్తి చేశారు పోలీసులు ఉదయం నుంచి రాకేష్ దత్త ను క్షణ క్షణం అనుసరించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని బీసీ రిజ ర్వేషన్లను 42 శాతం వరకూ అమలు చేసి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని సూటీగా డిమాండ్ చేశారు. కేంద్రం నిర్లక్ష్యం చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని భవిష్యత్ లో మిలిటెంట్ ఉద్యమానికి దిగుతామని గట్టిగా హెచ్చరించారు. పార్లమెంట్ లో బిల్లు ప్రవేశపెట్టి తొమ్మిదొవ షెడ్యూల్ లో పెట్టకాపోతే త్వరలో రాజ్ భవన్ ను అవసరమైతే పార్లమెంట్ ను ముట్టడిస్తామని ఈ సందర్బంగా జెట్. పి సెంటర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర గర్జించారు అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఈ బంద్ కు సహకరించిన వ్యాపార సంస్థలకు విద్యార్థులకు, యువజనులకు, కార్మికులు ఉద్యోగస్తులకు ధన్యవాదాలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో బీసీ జే.ఏ.సి కన్వీనర్స్ పిండి ప్రోలు రామమూర్తి మోడీ పల్లి కృష్ణమాచారి ,బత్తిని మధు గౌడ్, నాగ రామాచారి, డాక్టర్ కె వి కృష్ణారావు, యామ రవికుమార్, లింగన బోయిన పుల్లారావు, మోత్కూరు వెంకటేశ్వర చారి పోతగాని రమణ కుమార్ ,చెన్నోజు పుల్లయ్య ,మొరం పాపారావు నాగరాజు యాదవ్, పద్మాచారి గునిగంటి వీరన్న , దుంపటి సందీప్ మసనం శివరామకృష్ణ, జక్కుల ప్రకాష్ ,రాపోలు రాంబాబు గద్దె వెం కటరామయ్య, అనుముల సోమయ్య కేతన బోయిన నాగేశ్వరరావు, అమృతం మల్లికార్జున్, మసనం శివ నాగేశ్వరరావు కూరపాటి సతీష్ సమిత తదితరులు పాల్గొన్నారు.



# సైకిల్ స్టాండ్ ప్రారంభోత్సవం

**హాలియా, అక్టోబర్ 18 జనం సాక్షి:**
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హాలియా లో ఎస్ ఎస్ సీ 1%ర్% బ్యాచ్1985 - 86 కు చెందిన పూర్వ విద్యార్థుల సహకారంతో సైకిల్ స్టాండ్ ను ఏర్పాటు చేశామని వజ్ర తేజ రైస్ క్లస్టర్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ చిట్టిపోలు యాదగిరి అన్నారు. శనివారం స్థానిక హాలియా హైస్కూల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ దాతల సహకారంతో విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలని అన్నారు. పూర్వ విద్యార్థుల సహకారంతో పాఠశాలలో మొక్కలను నాటారు. పూర్వ విద్యార్థులందరూ పాఠశాల అభివృద్ధికై పాటుపడాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి గుండా కృష్ణమూర్తి, పూర్వ విద్యార్థులు కాకునూరి వెంకటేశం, నక్క శేఖర్, షేక్ జలీల్, కుకుడాల ఆంజనేయులు, మహేందర్, పాల్వాయి శంకర్, గుర్రం శ్రీను, వాడాల వెంకటయ్య, షేక్ మహమ్మద్ హుస్సేన్, వెంకటనారాయణ రెడ్డి, మాలకొండ య్య, నాగిరెడ్డి, చంద్రశేఖర్, గంజి శ్రీను, కుక్కడపు రమేష్, గజిని మధుసూదన్ ,నరసింహ, శేఖర్, రవీందర్ రెడ్డి, అశోక్ ,వెంకటరెడ్డి, జితేందర్ , రవీంద్ర చారి,రెడ్డి, ఖాజామైన, ఖాదర్,హమీద్, రామకృష్ణారెడ్డి, అన్నపూర్ణ, శ్రీదేవి జ్యోతి, నాగలక్ష్మి, యాదమ్మ ,విజయ పద్మ ఆశ బేగం సులోచన తదితరులు పాల్గొన్నారు.



సైకిల్ స్టాండ్ ప్రారంభోత్సవం.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో....

Shankar yadevelli | On 18 Oct 2025 | 5:20 PM



# విద్యార్థులను తీర్చిదిద్దడంలో టీచర్ శైలజ పాత్ర అభినందనీయం

## మండల విద్యాధికారి

**హాలియా, జనం సాక్షిఅక్టోబర్ 18:**
విద్యార్థుల్లో క్రమశిక్షణ, సమయపాలన, యూనిఫామ్ ధరించడం లాంటి విషయాల్లో విద్యార్థులను తీర్చిదిద్దడంలో టీచర్ శైలజ పాత్ర అభినందనీయమని అనుముల మండల విద్యాధికారి గుండా కృష్ణమూర్తి అన్నారు. శనివారం హాలియా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా పని చేస్తూ ఇటీవల గెజిటెడ్ హెడ్మాస్టర్ గా పదోన్నతి పొందిన అన్నా బత్తుల శైలజకు ఏర్పాటు చేసిన వీడ్కోలు సన్మాన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ విద్యార్థుల మానసిక స్థితిని గ్రహించి వారికి విద్యనందించడంలో మరియు ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలుగా ఉపాధ్యాయులను సమన్వయం చేయడంలో ఆమె కృషి ఎనలేనిది అన్నారు. అంకితభావంతో పనిచేయాలని దృక్పథం కలిగిన ఉపాధ్యాయురాలు కాబట్టే పలువురు ఉపాధ్యాయులు విద్యార్థులు ఆమె పనిచేసిన కాలంలో వ్యవహరించిన తీరు, ఆమె ద్వారా నేర్చుకున్న పద్ధతులను గుర్తు చేయడం మరియు విద్యార్థులు టీచర్ ద్వారానే మారమని తమ ఉపన్యాసం చెప్పడం సంతోషకరమని ప్రతి ఉపాధ్యాయుడు ఈ విధంగా వ్యవహరించి మన పాఠశాలకు వచ్చిన విద్యార్థులకు బోధన చేయాలని సూచించారు. అనంత ఉపాధ్యాయురాలు శైలజ మాట్లాడుతూ విద్యాలయమే మన ఇల్లుగా విద్యార్థులే మన పిల్లలుగా బోధన జరిగినప్పుడే ఫలితం సాధ్యమవుతుందని, బోధన అంటే కేవలం జ్ఞానం అందించడమే కాదు అది విలువలతో కూడుకున్నదై ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు శైలజ బాలకృష్ణ దంపతులను ఘనంగా డిపార్ట్మెంట్ల వారిగా ఉపాధ్యాయులు మరియు తరగతుల వారిగా విద్యార్థులు పిఆర్టీయు టిఎస్, యుటిఎఫ్ సంఘాల వారిగా పూర్వ విద్యార్థులు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సైదులు, నరసింహారెడ్డి ,రామకృష్ణారెడ్డి, వెంకట్రామిరెడ్డి, అరవింద్, నోవా, రవీందర్, అంజయ్య, చంద్రయ్య సైదిరెడ్డి, రవి , ముజాహిత్ అలీ, నాగేశ్వరరావు, సుందరయ్య, యుటిఎఫ్ ప్రసాద్, మహిళా ఉపాధ్యాయురాలు పార్వతమ్మ, కృష్ణవేణి, శకుంతల, కృష్ణవేణి, శ్రీదేవి, వసంత, మాధవి, రాయల్, కల్పలత తదితరులు పాల్గొన్నారు.

# పార్క్ కాదండోయ్.. పి.ఏ.పల్లి సబ్ మార్కెట్ యార్డ్..!



ఒక వైపు గోడ కూలి,రేకులు పూర్తిగా ఊడిపోయి కింద పడిపోయాయి.ఇంత జరిగినా కూడా మార్కెటింగ్ శాఖ అధికారులు చూసి చూడనట్లు చోద్యం చూస్తున్నారు.మార్కెట్ స్థలంలో గొర్రెలు, మేకలు, ఆవులు,ేగదెలు మేపడానికి, ఉండడానికి మాత్రమే పనికొస్తుందని రైతులు , గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభమైతే గాని వినియోగం లోకి రాదని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా మార్కెటింగ్ స్థలాన్ని వినియోగంలోకి తెచ్చి వర్తక వ్యాపారస్తులకు,రైతుల కొరకు వినియోగించాలని పలువురు రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# వడ్ల కొనుగోలు వేగవంతం చేయాలి

## ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

వడ్ల కొనుగోలు సాఫీగా సాగేందుకు చర్యలు చేపడుతున్నామని, రైతులకు మూడు రోజుల్లో డబ్బులు చెల్లిస్తాం అని అన్నారు. వర్షాకాలం నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని, తాడిపత్రితో వడ్లను సురక్షితంగా కప్పి ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఏఎంసీ చైర్మన్ రేఖ బాబురావు, డిస్టిక్ మేనేజర్ హరికృష్ణ డిస్ట్రిక్ట్ సివిల్ సప్లై ఆఫీసర్ రాజారాణి, డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ ఆఫీసర్ శ్రీధర్, ఏడిఏ వెంకటేశ్వరరావు, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి , వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి,వ్యవసాయ అధికారి శైలజ, సివిల్ సప్లై డిటి బాలమణి, ఏపీఎం తౌరియా నాయక్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు మర్రి నరసింహారెడ్డి, జిల్లా నాయకులు తడక వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, పట్టణ అధ్యక్షులు భారత లవ కుమార్, జిల్లా నాయకులు కళ్లెం రాఘవరెడ్డి, సామ మధుసూదన్ రెడ్డి, గోరంటి శ్రీనివాస్ రెడ్డి, కొట్టం కరుణాకర్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మద్ది అంజిరెడ్డి,కుక్క దానయ్య, సురవి వెంకటేష్ గౌడ్, రాజిరెడ్డి, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు ఫకీర్ యాదిరెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్లు మద్ది చంద్రారెడ్డి, కుసుకుంట్ల అలివేలు కొండల్ రెడ్డి, నాయకుల రావుల అనిల్, మార్కెట్ కమిటీ అధ్యక్షుడు బాల్రెడ్డి,నాయకులు బండారు ప్రకాష్ రెడ్డి,మునుకుంట్ల నరేష్, మర్రి పాండు రెడ్డి, యాదగిరి , కొంగరి ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ సమస్యల పరిష్కారం కొరకే ప్రజా బాట కార్యక్రమం

దేవరకొండ, అక్టోబర్ 18(జనం సాక్షి)
దేవరకొండ పట్టణంలోని టీజీఎస్పీడీసీఎల్ విద్యుత్ అధికారులు ప్రజా బాట కార్యక్రమం చేపట్టారు. తాజాగా శనివారం దేవరకొండ సెక్షన్ విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది పట్టణంలోని కొత్త బస్టాండ్ ప్రాంతంలోని ట్రాన్స్ఫార్మర్ చుట్టూ ఉన్న చెట్లను తొలగించి ట్రాన్స్ఫార్మర్ ను మరమత్తులు చేసారు. ఈ సందర్భంగా ఏడీఈ సైదులు, ఏ ఈ రాజేష్ మాట్లాడుతూ టీజీఎస్పీడీసీఎల్ సిఎండి ఆదేశాల ప్రకారం విద్యుత్ వినియోగదారుల పరిష్కారం కోసమే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. విద్యుత్ లో ఎలాంటి సమస్య వచ్చిన సొంత మరమ్మతులు చేయవద్దని సంబంధిత శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహనా కల్పించారు. ఇకపై ప్రజా బాట కార్యక్రమం ప్రతి మంగళ, గురు, శని వారాలలో నిర్వహిస్తామని తెలిపారు.

## వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు : ఎస్సై మధు

**గుర్రంపోడు అక్టోబర్ 18 (జనంసాక్షి)**



నల్గొండ జిల్లా గుర్రంపోడ్ మండల కేంద్రంలో రోడ్డుకి ఆనుకొని ఇరువైపుల ఉన్న తోపుడు బండ్లను దూరంగా జరిపించి వాహన దారులకు ఇబ్బందులు కలగకుండా గుర్రంపోడ్ ఎస్సై పసుపులేటి మధు చర్యలు తీసుకున్నారు.చిరు వ్యాపారులు రోడ్డుకి దూరంగా తమ తోపుడు బండ్లను ఏర్పాటు చేసుకొని వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా సహకరించాలని ఆయన కోరారు. ఆటోలు, ద్విచక్ర వాహననాలను రోడ్లపై నిలిపి ఉంచి ట్రాఫిక్ కి ఇబ్బంది కలిగిస్తే జరిమానాలు విధించి, కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## కృత్రిమ కాళ్లు ఉచిత పంపిణీ శిబిరం

**చౌటుప్పల్ అక్టోబర్ 18 (జనంసాక్షి)**






లయన్స్ ఇంటర్నేషనల్ తెలంగాణ అమెరికా తెలుగు సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 26న హయత్ నగర్ లో ఉచిత కృత్రిమ కాళ్ల పంపిణీ కొరకు స్క్రీనింగ్ క్యాంపు నిర్వహించ ఉన్నారని లయన్స్ జోన్ చైర్ పర్సన్ పోలోజు శ్రీనివాసాచారి తెలిపారు. కృత్రిమ కాళ్లు అవసరమైన వారు ఈ శిబిరంలో పాల్గొనాలని ఆయన కోరారు. కృత్రిమ కాళ్లు అవసరమైన వారు ప్రోగ్రాం అండ్ డిస్టిక్ కో ఆర్డినేటర్ లయన్ రవీందర్రావు బాచుపల్లి, ఫోన్: 9848344767, గ్రేటర్ క్లబ్ అధ్యక్షుడు లయన్ లింగయ్య పూస, ఫోన్: 9848299554, ప్రోగ్రాం సంయుక్త కోఆర్డినేటర్ లయన్ పరమేష్, ఫోన్: 9866549227 లను సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకోవాలని, ముందుగా పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని శ్రీనివాసాచారి కోరారు.



# నిజాయితీ చాటుకున్న ఐటిసి సెక్యూరిటీ గార్డ్

**బూర్గంపహాడ్ అక్టోబర్ 18 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక ఐ టి సి లో సీనియర్ సెక్యూరిటీ గార్డ్ గా పనిచేస్తున్న కె.వి రావు తన నిజాయితీని చాటుకున్నారు. ఐటిసి పిఎస్పీడీ కంపెనీలో ఉద్యోగం చేస్తున్న బాబా ఎస్బిఐ ఏటీఎం వద్ద నగదు డ్రా చేసే క్రమంలో డబ్బులు రాకపోవడంతో తిరిగి వెళ్ళిపోయాడు. కొద్దిసేపటి తరువాత అదే ఏటీఎం కు ఐటిసి కంపెనీలో పని చేస్తున్న సీనియర్ సెక్యూరిటీ గార్డ్ కెవి రావు ఏటీఎం లో డ్రా చేసి ఉన్న నగదు చూసి వెంటనే ఎస్బిఐ బ్యాంకు మేనేజర్ ఆ మొత్తాన్ని అందజేశాడు. బాబా బ్యాంకు మేనేజర్ కు ఫిర్యాదు చేయగా విచారణ చేసిన బ్యాంక్ అధికారులు ఆ నగదును బాబా కు అందజేశారు. నిజాయితీగా బ్యాంకుకు నగదును అందజేసిన కె.వి రావు ని బ్యాంకు మేనేజర్ వారి సిబ్బంది, ఐటిసి సెక్యూరిటీ సిబ్బంది అభినందించారు.

## గుర్రంపోడ్ లో అఖిల పక్షాల ఆధ్వర్యంలో బీసీ బంద్ విజయవంతం



గుర్రంపోడు అక్టోబర్ 18 (జనంసాక్షి)
నల్గొండ జిల్లా గుర్రంపోడ్ మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన బీసీ బంద్ కార్యక్రమం విజయవంతం అయ్యింది.బీసీల రిజర్వేషన్లు, హక్కులు సాధించే వరకు ఉద్యమిస్తామని అత్యవసర సేవలు మినహా రాష్ట్రవ్యాప్తంగా బంద్ కొనసాగింది. బస్సులు డిపోలకే పరిమితం కాగా, వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా మూసివేసి బంద్కు మద్దతు తెలిపాయి.డిమాండ్: బీసీలకు న్యాయమైన వాటా లభించే వరకు పోరాటం కొనసాగిస్తామని బీసీ సంఘాలు స్పష్టం చేశాయి. ఈ బంద్ ద్వారా బీసీ రిజర్వేషన్ల అంశాన్ని మరోసారి ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. వారు నినదించారు.ఈ కార్యక్రమంలో బిఆరెస్, కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం, బీసీ సంక్షేమ సంఘం, ముదిరాజ్ సంఘం, ఎమ్మార్పిఎస్, మాల మహానాడు నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# తుంగతుర్తి ఏరియా ఆసుపత్రికి ఆరుగురు స్పెషలిస్ట్ డాక్టర్లు

**తుంగతుర్తి అక్టోబర్ 18 (జనంసాక్షి)**
మండల కేంద్రంలోని తుంగతుర్తి ఏరియా ఆసుపత్రికి ఆరుగురు స్పెషలిస్ట్ డాక్టర్లు కేటాయించబడ్డారని ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ నిర్మల్ కుమార్ తెలిపారు. శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ వైద్య విధాన పరిషత్ వివిధ హాస్పటల్ లో పనిచేసే సివిల్ సర్జన్స్ స్పెషలిస్ట్ డాక్టర్లను సర్దుబాటు చేసే క్రమంలో తుంగతుర్తి ఏరియా ఆసుపత్రికి స్పెషలిస్ట్ డాక్టర్లు కేటాయించబడ్డారని తెలిపారు. ఈ మేరకు పల్మనాలజీ, ఆప్తాలజీ, రేడియాలజీ, జనరల్ సర్జన్, పీడియాట్రిక్, గైనకాలజిస్ట్, రెసిడెంట్ డాక్టర్, వైద్య విధాన పరిషత్ కేటాయించినట్లు తెలిపారు. త్వరలో వీరు విధులలో చేరనున్నట్లు తెలిపారు.

# "మేక సృజన" ని ఘనంగా సన్మానించిన మాజీ జడ్పీటీసీ



**బూర్గంపహాడ్ అక్టోబర్ 18 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని పాండవులు బస్తికి చెందిన మేకా సృజన రాష్ట్ర స్థాయి అండర్ 19 పుడ్ బాల్ జట్టుకు ఎంపిక అయిన విషయం తెలుసుకున్న మాజీ జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత వారి నివాసానికి వెళ్లి అభినందనలు తెలియజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. వారితో పాటు బూర్గంపహాడ్ బి ఆర్ ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు గోనెల నాని, మాజీ జడ్పీటీసీ భూపల్లి నరసింహా రావు, కోట రమేష్, బొల్లు రవి, మాజీ వార్డు మెంబర్ సౌకత్ అలీ, బర్ల సత్యనారాయణ, గ్రామ పెద్దలు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కిష్టాపురం కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో బంధు నిరసన కార్యక్రమం

**చింతలపాలెం(జనంసాక్షి)**
చింతలపాలెం మండలం,కిష్టాపురం కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో బిసి రిజర్వేషన్లకు మద్దతుగా బంధు నిరసనలు కార్యక్రమం చేపట్టారు,దుకాణాలను ముసివేయించారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ దాదా బుడే,చింతలపాలెం మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు షేక్ చప్రాసి,మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ షేక్ మున్న,ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు దాసరి అశోక్,గొర్రె సత్యం,ఆది వెంకట్ రావు,చిన్న బుజ్జి,ఉస్మాన్,బాజీ హసన్,షేక్ ఆలే సైదా తదితరులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## సొంత ఖర్చులతో ఇరువైపులా పిచ్చి చెట్లు తొలగింపు

గుర్రంపోడు అక్టోబర్ 18 (జనంసాక్షి)
గుర్రంపోడ్ మండలం ఉట్లపల్లి గ్రామానికి వెళ్లే రోడ్డు పూర్తిగా కంప చెట్లతో నిండిపోయి ప్రయాణానికి ఇబ్బందిగా మారింది.దీంతో అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు భీమనపల్లి శ్రీను తన సొంత ఖర్చులతో సుమారు 3 కిలోమీటర్ల మేర రోడ్డుకు ఇరువైపుల చెట్లను తొలగించాడు.దీంతో రోడ్డు విశాలవంతంగా మారడంతో గ్రామస్తులు, వాహనదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గాదెపాక బిక్షం, జక్కు ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర బంద్‌కు దూదేకుల సంఘం మద్దతు




**ఖమ్మం, (జనంసాక్షి):**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీ లకు 42% శాతం రిజర్వేషన్ సాధనకై జరిగిన బంద్ కు నర్భాషా / దూదేకుల ముస్లిం మైనారిటీ సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటించింది. దూదేకుల నర్భాషా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యకుడు షేక్ సయ్యద్ బాషా ఆధ్వర్యంలో పేవిలియన్ గ్రౌండ్ నుండి మయూరి సెంటర్, పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది%-% రాష్ట్ర అధ్యక్షులు షేక్. సయ్యద్ బాషా మాట్లాడుతూ, - దూరేకుల కులం బీసీ-బీ నందు ఉన్నది. రిజర్వేషన్ నందు మనం కూడా భాగస్వామ్యం కాబట్ట బంద్ నిర్వహించాం.బీజేపీ నాయకుడు బండి సంజయ్ కేంద్ర లో సపోర్ట్ను చేస్తాం -అంటున్నారు.. బీజేపీ దొండ వైఖరి చూపిస్తున్నారు. మేము దూదేకుల ముస్లిం అందరం ఇస్లాం పద్ధతులను ఆచరిస్తున్నాము ముస్లింల దరకత బీసీ లకు 42% రిజర్వేషన్ ను మీరు ఆపాలని చూస్తే ముస్లింలు అందరం కలిసి కట్టుగా బీజేపీ ప్రభుత్వం చేసే కార్యక్రమాలను అడ్డుకుంటాం . దయచేసి చెబుతున్నాల మంస్లింలు అనే కుంటి సాకు చూపి రిజర్వేషన్ ను అడ్డుకుంటే బీజేపీ నాయకుల్ని తెలంగాణలో తిరగనివ్వ మని హెచ్చరించారు. తెలంగాణ లోని అన్ని మండలాలు నియోజకహాల వారిగా దేశవ్యాప్తంగా ఉన్న దూదేకులు బంద్ కు సంపూర్ణ మద్దరు ప్రకటిం చమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళాధ్యక్షురాలు షేక్. జానిబేగం, ఉపాధ్యక్షులు షేక్ . సభినాబి జిల్లా అధ్యక్షులు, షేక్ రహింపాషా, నగర ప్రధాన క్యాథరిన షేక్. సైదా వంస్సేన్, సినియర్ నాయులు షేక్ సైదులు జిల్లా అర్గనైజింగ్ సెక్రెటరి షేక్. దర్గాగి సావెబ్, మస్తాన్ షేక్, షరిఫ్, షక్, మీం, షేక్. సైరులు, ముదిగొండ షేక్. నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తిలో బీసీ బంద్ విజయవంతం

## వేరువేరుగా బందులో పాల్గొన్న ప్రధాన పార్టీలు



**తుంగతుర్తి అక్టోబర్ 18 (జనంసాక్షి)**
బీసీ రిజర్వేషన్ 42 శాతం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర బీసీ సంఘాలు ఇచ్చిన బందు పిలుపుమేరకు తుంగతుర్తి మండల కేంద్రంలో శనివారం బంద్ సంపూర్ణంగా జరిగింది. బీసీ బంద్ సందర్భంగా కాంగ్రెస్, సిపిఐఎం, వామపక్షాలు కలిసి పాల్గొనగా, బిఆర్ఎస్, బిజెపి పార్టీలు ఎవరికి వారే బందులో పాల్గొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని ఆయా పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మెయిన్ రోడ్డు పై ర్యాలీ నిర్వహించి ధర్నాలో పాల్గొన్నారు, ఉదయం నుండి వ్యాపార వాణిజ్య సంస్థలు విద్యాసంస్థలు పెట్రోల్ బంకులు స్వచ్ఛందంగా మూసివేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల బిల్లును ప్రభుత్వ ఆమోదించి గవర్నర్కు పంపిస్తే, ఆ బిల్లులను గవర్నర్ కేంద్రం ప్రభుత్వానికి పంపిస్తే కేంద్ర ప్రభుత్వం ఆ బిల్లుల మీద ఎటువంటి స్పందన తెలియజేయలేదని అన్నారు కేంద్ర ప్రభుత్వానికి బీసీల మీద ప్రేమ ఉంటే కచ్చితంగా బీసీ బిల్లులను పరిశీలించి రాజ్యాంగ సవరణ చేసి తొమ్మిది షెడ్యూల్లో చేర్చి స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించవచ్చని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ జీవో9 ను తీసుకొస్తే రెడ్డి జాగృతి నాయకులు హైకోర్టులో కేసు వేశారని తెలిపారు, ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయపరమైన రిజర్వేషన్లను చట్టబద్ధంగా కల్పించాలని డిమాండ్ చేశారు, బంద్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తుంగతుర్తి పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తుంగతుర్తి మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, మాజీ దేవాలయ చైర్మన్ ముత్యాల వెంకన్న, కాంగ్రెస్ నాయకులు తిరుమల ప్రగడ కిషన్ రావు, కటకం వెంకటేశ్వర్లు, వీరబోయిన రాములు, మాచర్ల అనిల్ కాస్ట్రో, బత్తుల జలంధర్, కొండరాజు, నాగయ్య సిపిఎం నాయకులు బుర్ర శ్రీనివాస్ ఓరుగంటి అంతయ్య లు పాల్గొనగా బి ఆర్ ఎస్ నాయకులు గుండ గాని రాములు గౌడ్ ,గోపగాని రమేష్, తునికి సాయిలు, గోపగాని శ్రీనివాస్, తడకమల రవికుమార్, గోపగాని వెంకన్న ,తదితరులు పాల్గొన్నారు. భారతీయ జనతా పార్టీ నుండి సింగిల్ విండో డైరెక్టర్ పెండెం యాదగిరి మాజీ ఉపసర్పంచ్ ఉప్పుల లింగయ్య, మాజీ ఎంపిటిసి పులి పంపుల సైదులు, మండల పార్టీ అధ్యక్షుడు నారాయణదాసు నాగరాజు, రఫిక్ లతోపాటు పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు తుంగతుర్తి మెయిన్ రోడ్డు పై ఉదయం నుండి కాంగ్రెస్ వారు కొంతసేపు, బిఆర్ఎస్ పార్టీ వారు, కొంతసేపు బిజెపి వారు కొంతసేపు ఎవరికి వారే నిరసన తెలియజేశారు.

# స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లకు బీసీల పట్టు

- బంద్ ఫర్ జస్టిస్ పేరుతో తెలంగాణ బంద్‌కు పిలుపు
- రాష్ట్ర వ్యాప్తంగా డిపోలకే పరిమితమైన ఆర్టీసీ బస్సులు
- బంద్‌కు కాంగ్రెస్ బీఆర్ఎస్ బిజెపి సిపిఐ సిపిఎం టిజెఎస్ సహా అన్ని పార్టీల సంఘాల మద్దతు
- మూతపడిన దుకాణాలు స్తంభించిన జనజీవనం




**కొండమల్లేపల్లి, అక్టోబర్ 18 (జనంసాక్షి):**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర బంద్ కు పిలుపునిచ్చిన నేపథ్యంలో కొండమల్లేపల్లి మండలంలో శనివారం అన్ని పార్టీలలో ఉన్న బీసీ సంఘాల నాయకులు సమిష్టిగా బంద్ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు తలెత్తకుండా శాంతియుతంగా బీసీ సంఘాలు బందును పాటించాయి. బీసీ సంఘాల బంద్ కు కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలోని అన్ని వ్యాపార వాణిజ్య సంఘాలు సంపూర్ణంగా మద్దతు తెలిపాయి. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న ప్రధాన డిమాండ్‌తో తెలంగాణలో పూర్తిగా బంద్ కొనసాగింది. బీసీ సంఘాలు బంద్ ఫర్ జస్టిస్ పేరుతొ ఇచ్చిన పిలుపునకు రాష్ట్రవ్యాప్తంగా అనూహ్య స్పందన లభించింది. బంద్ ప్రభావంతో ప్రజా రవాణా వ్యవస్థ పూర్తిగా నిలిచిపోగా వ్యాపార, వాణిజ్య కార్యకలాపాలు సైతం ఎక్కడికక్కడ ఆగిపోయాయి బీసీ జేఏసీ బంద్‌కు అధికార కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ బంద్‌లో పాల్గొనాలని కాంగ్రెస్ నేతలకు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు బంద్‌లో ఎమ్మెల్యే బాలునాయక్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు. అధికార కాంగ్రెస్ పార్టీతో పాటు బిఆర్ఎస్, బిజెపి, సిపిఐ, సిపిఎం, టీజేఎస్ అన్ని పార్టీలతో పాటు ఆయా బీసీ సంఘాలు సంపూర్ణ మద్దతు ప్రకటించాయి.



# బీసీ హక్కుల సాధనకు పాపటపల్లి బంద్ విజయవంతం

**రఘునాథపాలెం మండలం, అక్టోబర్ 18 (జనంసాక్షి):**
పాపటపల్లి గ్రామంలో బీసీ బంద్ కార్యక్రమం శనివారం ఉత్సాహంగా జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా బీసీ హక్కుల సాధన కోసం చేపట్టిన బంద్‌కు గ్రామస్థులు విశేష మద్దతు తెలిపారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలు, పెట్రోల్ బంకు, వాణిజ్య సంస్థలు పూర్తిగా మూతపడ్డాయి. గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంఘీభావం తెలిపారు. బీసీలకు రాజకీయ, ఆర్థిక, విద్యా రంగాల్లో సమాన హక్కులు కల్పించాలని, బీసీ జనగణనను వెంటనే చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దుంపటి నగేష్, దుంపటి లక్ష్మణ్, అరేంపుల వెంకటేశ్వర్లు (డాక్టర్ బాబు), మాధవచారి, పరుశురాం, పావురాల శ్రీను, తోట లక్ష్మణ్, ఎల్లయ్య, జూల మల్లి, మీరా, శ్రవణ్, శివసాయి, తగరం ప్రశాంత్, గంగుల సాయి, చైతన్, లల్లూ, కాజా, భార్గవ్, భాను, సతీష్, తాజు, రాజా, కిరణ్, తేజ తదిత రులు పాల్గొన్నారు. గ్రామంలో శాంతిభద్రతల పర్యవేక్షణకు పోలీసులు తగిన ఏర్పాట్లు చేశారు. బీసీ సంఘాల పిలుపు మేరకు పాపటపల్లి గ్రామం మొత్తం బంద్‌లో ఐక్యంగా పాల్గొని బీసీల ఐక్యతను చాటింది.

# బంద్ ప్రశాంతం



**కనగల్, అక్టోబర్ 18 (జనంసాక్షి)**
బీసీల 42 శాతం రిజర్వేషన్ సాధనలో భాగంగా బీసీ ఐకాస ఇచ్చిన రాష్ట్ర బందు పిలుపుమేరకు శనివారం కనగల్ మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో వ్యాపార సముదాయాలను, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలతో పాటు విద్యాసంస్థలను బందు చేశారు. అనంతరం కనగల్ చౌరస్తాలో గంటసేపు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం బీసీలను కేవలం ఓటు బ్యాంకు గనే వాడుకుంటుంది తప్ప వారికి సామాజిక న్యాయం కల్పించడంలో ఘోరంగా విఫలమైందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కరీం పాషా, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అయితగోని యాదయ్య గౌడ్, బిసి ఐకాస నాయకులు కడారి కృష్ణయ్య, బోయపల్లి జానయ్య గౌడ్, కా రింగు జానయ్య గౌడ్, పాలకూరి సైదులు బండమీది రాము, జనుకుంట్ల అంజయ్య, భార్గవ్, భూపతి, కదిరి శ్రీశైలం, నాగరాజు, నరసింహ, ఊశయ్య, కుమార్, కొండ మారయ్య, కోటేష్, సతీష్, రామచంద్రం, జిల్లా రవి, కిషన్, ఆశీర్వాదం, కందుల లక్ష్మయ్య, శంకర్ నాథ్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బందు విజయవంతం



**కనగల్, అక్టోబర్ 18 (జనంసాక్షి)**
బీసీల కు42 శాతం రిజర్వేషన్లు కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం దొంద వైఖరిని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో వ్యాపార సంస్థలు, బ్యాంకులు, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలను మూసివేయించి బందును విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఏ జిల్లా సభ్యుడు కే రాజారెడ్డి, మాజీ జెడ్పిటిసి లు నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, చిట్ల వెంకటేశం,మండల పార్టీ అధ్యక్షులు గడ్డం అనుప్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ కన్వీనర్ గోలి జగాల్ రెడ్డి, నర్సింగ్ కృష్ణయ్య గౌడ్ గుండె బోయిన నరసింహ చిలక రాజు వెంకన్న, పోచమల్ల లింగయ్య,, బొడ్డు పెల్లి శ్రీను, మురళీధర్ గౌడ్, కట్టెబోయిన నాగరాజు అందుగుల వెంకటేశం, సింగం లక్ష్మీనారాయణ, పగిడిపాటి సత్తయ్య, సతీష్, సైదులు, మండల పరమేష్, మాచర్ల దశరథ, ఎస్ రాజు, మదన్, వెంకన్న, నరేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




## బీసీ బంద్ కి మద్దతుగా బీసీ,ఎస్సీ,ఎస్టీ జేఏసీ , ధర్మ సమాజ్ పార్టీ..!

### బీసీ 42 శాతం రిజర్వేషన్ ను భారత రాజ్యాంగం 9వ షెడ్యూల్ లో పెట్టాలని ధర్మ సమాజ్ పార్టీ డిమాండ్

**పి.ఏ.పల్లి,అక్టోబర్ 18 (జనంసాక్షి)** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ జేఏసీ ఆద్వర్యం లో తలపెట్టిన బీసీ బంద్ లో భాగంగా అంగడిపేట స్టేజి వద్ద దేవరకొండ నియోజక వర్గంలో బీసీ బంద్ కి మద్దతు గా రాష్ట్ర వ్యాప్తంగా ధర్మ సమాజ్ పార్టీ అధినేత డాక్టర్ విశారదన్ మహరాజ్ పిలుపు మేరకు ధర్మ సమాజ్ పార్టీ మరియు బీసీ,ఎస్సీ, ఎస్టీ జేఏసీ పూర్తి మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజక్ వర్గ ఇంచార్జ్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బీసీ ల రిజర్వేషన్ల పేరు మీద కాంగ్రెస్ తో పాటు బీజేపీ,బిఆర్ఎస్ పార్టీ లు ఆటలు అడుతున్నాయి అని,బీసీ 42 శాతం రిజర్వేషన్ ను భారత రాజ్యాంగం 9వ షెడ్యూల్ లో పెట్టే దాకా ఈ పోరాటం ఆగదు,తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం కంటే వేయి రెట్లు ఎక్కువ జరగబోతుంది అని ఆయన అన్నారు.అదేవిధంగా 24 వ తేదీన హైద్రాబాద్ ఇందిరా పార్క్ దగ్గర బీసీ,ఎస్సీ,ఎస్టీ జేఏసీ మరియు బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆద్వర్యం లో బారీ ధర్నా కార్యక్రమం ఉంటుందని అని దానికి అందరూ కూడా మద్దతు గా హైద్రాబాద్ చేరుకొని బీసీ రిజర్వేషన్ల కొరకు పోరాటం ఉధృతం చేయాలన్నారు. బీసీ,ఎస్సీ,ఎస్టీ ల రాజ్యాధికారం కోసమే ధర్మ సమాజ్ పార్టీ టడీఎస్పీఊ మరియు బీసీ,ఎస్సీ,ఎస్టీ జేఏసీ నిరంతం పోరాటం చేస్తుంది,రాబోయే రోజుల్లో ఇంకా బారీ పోరాటాలకు తెరలేపనుంది అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ,ఎస్సీ,ఎస్టీ జేఏసీ రాష్ట్ర నాయకులు బోగోజు మహేశ్వర చారి,డీఎస్పీ నియోజక వర్గ ఇంచార్జ్ వెంకటేశ్వర్లు,డీఎస్పీ మండల నాయకులు దశరథ పాల్గొన్నారు.

## మండల స్థాయి క్రీడల్లో శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థుల ఘనత




**మధిర, అక్టోబర్ 18 (జనంసాక్షి):** ఖమ్మం జిల్లా మధిర మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి గ్రామంలో గత మూడు రోజులుగా నిర్వహించిన 2025-26 మండల స్థాయి పాఠశాలల క్రీడా పోటీలలో మధిర శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ చాటుతూ మరోసారి తమ సత్తాను చాటారు. అన్ని విభాగాలలో ఆధిపత్యం చాటిన శ్రీనిధి స్పోర్ట్స్ టీములు క్రింది విజయాలను సాధించాయి – జూనియర్ గర్ల్స్ కబడ్డీ – ప్రథమ స్థానం, సీనియర్ గర్ల్స్ కబడ్డీ – ప్రథమ స్థానం, జూనియర్ బాయ్స్ కబడ్డీ – ప్రథమ స్థానం, జూనియర్ బాయ్స్ వాలీబాల్ – ద్వితీయ స్థానం, సీనియర్ బాయ్స్ ఖో-ఖో – ద్వితీయ స్థానం, జూనియర్ బాయ్స్ ఖో-ఖో – ద్వితీయ స్థానం సాధించి ప్రతీ విభాగంలో శ్రీనిధి విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరచి ముందంజలో నిలిచి. పాయింట్ల ఆధారంగా లిఓవర్ ఆల్ చాంపియన్ షిప్ ట్రోఫీని మరోసారి సొంతం చేసుకుంది . గత సంవత్సరం, ఈ సంవత్సరం వరుసగా రెండోసారి ఛాంపియన్స్ గా అవతరించారు.ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన ఘనమైన అభినందన కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ప్రిన్సిపల్ బి. అంజన బాబు, డైరెక్టర్ చందు మాట్లాడుతూ శ్రీనిధి విద్యార్థులు విద్యతోపాటు క్రీడా రంగంలోనూ అగ్రగాములుగా నిలవడం గర్వకారణం అని, శ్రీనిధి పాఠశాల లో నిరంతర క్రీడలను ప్రోత్సహించడం వలన ఈ విజయం లభించిందని పేర్కొన్నారు. ఈ విజయాలలో నిరాతరం శ్రమించిన క్రీడాకారులను, వారికి శిక్షణ అందించిన పి.డి. ప్రవీణ్ కుమార్, శివ పి.ఈ.టి. కరిష్మా లను ప్రత్యేకంగా సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డి. శ్రీను, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొని విజేతలను అభినందించారు.



## పాకిస్తాన్ మ్యాచ్ లో అదరగొట్టిన తిలక్ వర్మ ను కలిసిన రాపోలు నవీన్ కుమార్

**నేరేడుచర్ల ( జనంసాక్షి ) :**

పాకిస్తాన్ మ్యాచ్ లో అదరగొట్టిన ఇండియా క్రికెటర్ తిలక్ వర్మ ను శుక్రవారం, హైదరాబాద్ లో కలిసి అభినందనలు తెలియజేసి పూల మొక్కను అందజేసిన బిఆర్ఎస్ హుజూర్ నగర్ నియోజకవర్గం నాయకులు రాపోలు నవీన్ కుమార్ తిలక్ వర్మ ని సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది కేవలం మ్యాచ్ గెలుపు కాదు, ఇది మనం గెలిచిన గౌరవం అసియా కప్ ఫైనల్లో పాకిస్థాన్‌పై కీలక ఇన్నింగ్స్‌తో భారత్ విజయంలో భాగస్వామి అయిన తిలక్ వర్మ రానున్న రోజుల్లో ఇంకా ఎన్నో గొప్ప విజయాలు అందుకోవాలని. ఇది కేవలం క్రికెట్ కాదు ఇది మన సంస్కృతి, గౌరవం, మరియు మనసుల గెలుపు అని కొనియాడారు. అభినందనలు తెలిపిన వారిలో ముస్లిం నాయకులు కలిమ్, హుస్సేన్, తకెళ్ళ నాగార్జున, ఉన్నారు.

## మండల వ్యాప్తంగా బీసీ బందు సంపూర్ణం

### బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేయాలని బందుకు మద్దతిచ్చిన అఖిలపక్షం

**ఆళ్లపల్లి మండలం అక్టోబర్18( జనంసాక్షి):** బీసీలకు 42%శాతం రిజర్వేషన్లు కల్పించాలని మండల వ్యాప్తంగా సంపూర్ణంగా బంధు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆళ్లపెల్లి మండల బీసీ సంఘం నాయకులు అఖిలపక్షం నాయకులు మాట్లాడుతూ బీసీలకు42% రిజర్వేషన్లు అమలు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా బీసీ బందు నిర్వహించడం అందుకు అన్ని పార్టీలు మద్దతు ఇవ్వడంతో పార్లమెంటులో బీసీ రిజర్వేషన్ బిల్లు వెంటనే ఆమోదించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో.తాళ్లపల్లి వెంకన్న,తాళ్లపల్లి రవికుమార్, తాళ్లపల్లి చిరంజీవి,పొదిల రాము,యాసారపు బాబు,మాజీ ఎంపీపీ పడిగసమ్మయ్య,మాజీ జెడ్పిటిసి కొమరం హనుమంతరావు,మాజీ ఎంపిటిసి కొమరం హనుమంతు,రేసు ఎల్లయ్య, వాసం శ్రీకాంత్, రణం మల్లికార్జున్,తాళ్లపల్లి శ్రవణ్,శేఖర్, నవజీవన్, అన్వేష్, వికాస్, దొడ్డి రాము సాగర్,కోటిశేఖర్,నరేందర్,నరేష్, కనకాచారి,గోవింద చారి,ముప్పారపు నరసింహులు,అంజన్న,కోటేష్ బీసీ సంఘం నాయకులు, అఖిలపక్షం నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



## మళ్ళీ ఉద్రిక్తంగా మారిన ఎరుగట్ల డబుల్ బెడ్రూమ్ ఇళ్ల వివాదం

### ○గ్రామంలో నెలకొన్న ఉద్రిక్త వాతావరణం

### ○గ్రామస్తులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

**పెనుబల్లి, అక్టోబర్ 18 (జనంసాక్షి)**





ఖమ్మం జిల్లాపెనుబల్లి మండలం ఏరుగట్లలో మరోసారి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక గ్రామంలో ఉధృత పరిస్థితులకు దారి తీసింది, శనివారం కొందరి గ్రామస్తులను పోలీసులు అదుపులోకి తీసుకొన్నారు,గ్రామంలో పెద్ద ఎత్తున పోలీసులతో పికెటింగ్ ఏర్పాటు చేశారు,గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన 40 ఇండ్లకు లబ్ధిదారుల ఎంపికలో రాజకీయ ప్రమేయం చోటు చేసుకుంటుందని ఒక వర్గానికి చెందిన గ్రామస్తులు ఆరోపిస్తున్నారు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణానికి స్థలాలు ఇచ్చిన 15 మందికి ఇండ్ల ఎంపికలు ప్రాధాన్యత ఇస్తామని అనాటి అధికారులు హామీ ఇచ్చినట్లుగా తెలియజేస్తున్నారు,స్థలాలు ఇచ్చినవారు కోర్ట్ ఆర్డర్ తో ఇండ్లలోకి ప్రవేశించడంతో గురువారం వివాదం చోటుచేసుకుంది, జిల్లా కలెక్టర్ కు నివేదిక పంపించి, కలెక్టర్ ఆదేశాలతో లబ్ధిదారుల ఎంపిక చేస్తామని స్థానిక అధికారులు గ్రామస్తులకు సర్ది చెప్పడంతో వివాదం సర్దుమనిగిందనుకున్నారు,స్థలాలు ఇచ్చిన వారిని మినహాయించి కొత్తగా ఎంపిక చేసిన వారిని ఇళ్లలోకి పంపించడంతో తిరిగి శనివారం వివాదం చోటుచేసుకుంది.

## ప్రశాంతంగా బంద్

**మేళ్లచెరువు మండలం (జనంసాక్షి)**



మేళ్లచెరువు మండల కేంద్రంలో సిపిఎం సిపిఐ .టిఆర్ఎస్. బీసీ .జేఏసీ. ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని మండల కేంద్రంలో వ్యాపార వర్గాలు. ప్రైవేట్ స్కూలు. హై స్కూల్. ఎమ్మార్వో ఆఫీస్. ఎండిఓ ఆఫీస్. ఈ బంద్ కి సహకరించిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాం అనంతరం మెయిన్ రోడ్డుపై బందు నిరసన కార్యక్రమం భద్రారెడ్డి అధ్యక్షా జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి వట్టేపు సైదులు మాట్లాడుతూ బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించడంలో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం విఫ్లమైందని వారి విమర్శించినారు. రాష్ట్రంలో అసెంబ్లీ సాక్షిగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని అసెంబ్లీలో తీర్మానం చేసి జీవో నెంబర్ 9 తీసుకురావడం జరిగింది. ఇట్టి జీవోను రాష్ట్ర గవర్నర్ పంపించిన జీవో అమలు చేయటంలో రాష్ట్ర గవర్నర్ విఫలమైనారని వారి విమర్శించినారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం దేశ ప్రధాని నరేంద్ర మోడీ బిసి వాళ్ళ అని చెప్పుకుంటా బీసీలపై సవితి తల్లి ప్రేమ చూపుతున్నారని విమర్శించినారు. రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకుపోయి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని మెడలు వంచి జీవో 9 అమలు చేసుకొని రావాలని వారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బీసీలు ఐక్యంగా ఉండి ఐక్య పోరాటాలు నిర్వహించాలని వారు పిలుపునిచ్చిన నారు. రాష్ట్రంలో కేంద్ర మంత్రులు ఇద్దరు ఉన్న ఎనిమిది మంది ఎంపీలు ఉన్న బీసీ రిజర్వేషన్ కు ఏం మద్దతిస్తున్నారని ఈ బందులో పాల్గొంటున్నారని వారన్నారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల నాయకులు జనగా సైదులు . ఎస్ కే జానీ. శివ. సిపిఎం మండల నాయకులు గుండు సైదులు, మరల కొండలు, పాలేలి వెంకటేశ్వర్లు, బావని ఆదినారాయణ. ముంజల శంకర్, నరేష్, పాలెల్లి అంజి. బుస సైదులు. సిపిఐ మండల నాయకులు పాపిరెడ్డి ,కోటమ్మ, నారాయణ. బీసీ సంఘం నాయకులు నారాయణ, కావ్య, అంబాజీ, తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి

# రెజొనెన్స్ శ్రీనగర్‌లో "దీపావళి వేడుకలు"



**ఖమ్మం, (జనంసాక్షి) :**
స్థానిక శ్రీనగర్‌కాలనీలోని రెజొనెన్స్ స్కూల్‌లో దీపావళి వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు రకరకాల ఆకారాలలో దీపాలను వెలిగించి కండ్లు మిరుమిట్లు గొలిపే విధంగా రంగు రంగుల కాంతివంతమైన కాకరవత్తులను వెలిగించి ఒక రోజు ముందుగానే దీపావళికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కొండా శ్రీధర్ రావు మాట్లాడుతూ దీపావళి పండుగను కాలుష్యరహితంగా, పర్యావరణ హితంగా జరుపుకోవాలని తారాజువ్వలాగా ఆకాశమే హద్దుగా అభివృద్ధి పథంలో దూసుకు పోవాలంటూ మీ భవిష్యత్తు అంతా దీపావళి వెలుగుల మాదిరి ప్రకాశవంతం కావడానికి రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ ప్రణాళిక బద్దంగా పనిచేస్తుందని ప్రత్యేకంగా తెలియచేసారు. దీపావళి ప్రత్యేకతను తెలియచేస్తూ చెడుపై మంచి విజయానికి చిహ్నంగా దీపావళిని జరుపుకుంటారని అందరి జీవితాలలో అంధకారం తొలిగి వెలుగులు నిండాలని సుఖ సంతోషాలతో ఉండాలని విద్యార్థులను ఆశీర్వ దించి అందరికి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాల డైరెక్టర్ కొండా కృష్ణవేణి పాల్గొని పర్యావరణ హితమైన దీపాల వెలుగులతో దీపావళి జరుపుకోవాలని విద్యార్థులు టపాసులు కాల్చే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేస్తూ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ పి.వి.ఆర్.మురళీమోహన్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# సమస్యల పరిష్కారం కోసం వినతి

**ఖమ్మం, (జనంసాక్షి):**
సంవత్సర పరిష్కారం కోసం ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులు ఖమ్మం డిపో మేనేజర్ శివప్రసాద్ కు శనివారం వినతిపత్రం అందించారు. ఖమ్మం డిపోలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. అట్టి సమస్యలను పరిశీలించి త్వరలో డిపో పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం రీజియన్ ప్రచార కార్యదర్శి తోకల బాబు, కోశాధికారి పగిళ్లపల్లి నరసింహారావు, డిపో కార్యదర్శి గుగ్గిల రోశయ్య, సహాయ కార్యదర్శి వి.సురేష్, కోశాధికారి గడ్డం అయోధ్య మహిళా డిపో కన్వీనర్ రామలక్ష్మి, బిఎఎన్ స్వామి, బి. నాగిరెడ్డి, కేవీ లింగయ్య, బేబి గుడిమళ్ళ తదితరులు పాల్గొన్నారు.

# మధిరలో ప్రశాంతంగా బీసీల బంద్

**మధిర, అక్టోబర్ 18 (జనం సాక్షి):**
తెలంగాణ రాష్ట్రంలో జనాభా ప్రాతిపదికన బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ బీసీ బందుకు పిలుపునిచ్చిన నేపథ్యంలో అఖిలపక్ష పార్టీలు బీసీ బందుకు మద్దతు తెలిపి బంధు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈరోజు ఉదయం నుండి మధిర ఆర్టీసీ బస్టాండ్ నుండి బస్సులు నిలిపివేశారు ఆర్టీసీ డిపో ముందు అఖిలపక్ష పార్టీలు ధర్నా నిర్వహించారు. మధిర ప్రధాన వీధులలో వర్తక వాణిజ్య వ్యాపారాలను మూసివేశారు వ్యాపారస్తులు కూడా బీసీ బందుకు సహకరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, టిడిపి,సిపిఎం, సిపిఐ, బిజెపి పార్టీలతోపాటు ఎమ్మార్పీఎస్ మాల మహానాడు ఇతర కుల సంఘాలు మద్దతు తెలిపి బందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అఖిలపక్ష పార్టీ నాయకులు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం పార్లమెంట్లో బీసీ రిజర్వేషన్ బిల్లును పెట్టి ఆమోదింప చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలోబెజవాడ రవిబాబు సిపిఐ,



శీలం నాగేశ్వరరావు, రామ నర్సయ్య సిపిఎం, టిడిపి నాయకులు నాగలవంచ శ్రీను, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సూరం శెట్టి కిషోర్, టౌన్ అధ్యక్షుడు రమణ గుప్తా, జిల్లా గౌడ సంఘ అధ్యక్షులు యార్లగడ్డ నరసింహారావు యర్రగుంట రమేష్ మున్నూరు కాపు నియోజకవర్గ అధ్యక్షులు ఆళ్ళ కృష్ణ టౌన్ సెక్రెటరీ దేవిశెట్టి కృష్ణ లంకిమళ్ళ నాగేశ్వరరావు ఆవుల కిరణ్, తలుపుల వెంకటేశ్వర్లు దూదేకుల జానీ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సాలిక సురేష్ కర్ణాటక రామారావు బీసీ సెల్ చిలువేరు బుచ్చయ్య బిట్రా వద్దండయ్య మైనార్టీ సెల్ షేక్ జహంగీర్ దండిశెట్టి సంపత్ జానీ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మేకల రాజా, పవన్ కళ్యాణ్, పార్శపు ఎనుక, కాంగ్రెస్ నాయకులు సంగయ్య మోదుగు బాబు ఆవుల కృష్ణ చెన్నం స్వామి బాణావతి రమణ నాయక్ వేల్పుల అనంతరామయ్య ఐఎన్టీసీయు అధ్యక్షుడు నూరుద్దీన్ కృష్ణ నాసిం నాగులవంచ శ్రీనివాసరావు టిడిపి, విశ్వబ్రాహ్మణ సంఘ రాష్ట్ర కార్యదర్శి బాణాల శంకరాచారి, తదితరులు పాల్గొన్నారు.

# శరీర దానం ఒక సామాజిక స్ఫూర్తి

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**




ఒక వ్యక్తి తన మరణానంతరం శరీర దానం చేయడం ద్వారా భావితరాలకు ఉపయోగపడే వైద్య విద్యార్థుల పరిశోధనా నిమిత్తం మానవాళికి అందించే అద్భుత సామాజిక స్ఫూర్తి కార్యక్రమం అని సూర్యాపేట స్పందన అవయవ దాన సంస్థ ప్రతినిధులు తెలిపారు. శనివారం శ్రీవెంకటేశ్వర కాలనీకి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు, ధ్యాన మండలి సభ్యుడు పులుసు వెంకటయ్య, స్వరాజ్యం దంపతులు శరీర దాన అంగీకార పత్రాన్ని సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు జి.రమేష్, మిట్టకోల కోటయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ గౌరవ అధ్యక్షులు గుండా రమేష్ మాట్లాడుతూ శరీర దాతలుగా ముందుకు వచ్చిన వెంకటయ్య దంపతులను అభినందించారు.

## కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో
# బీసీ బిల్లును ప్రవేశపెట్టాలి

**నేరేడుచర్ల (జనంసాక్షి):**



రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనపై హైకోర్టు ఇచ్చిన స్టేను నిరసిస్తూ బీసీ సంఘాల జేఏసీ పిలుపు మేరకు నేరేడుచర్ల ప్రధాన కూడలి వద్ద అన్ని రాజకీయ పార్టీల పాటు పలు ప్రజా సంఘాలు వ్యాపార వర్గాలు స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ,రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి గవర్నర్ కి బిల్లు పంపించిన దాని పై ఎటువంటి నిర్ణయం తీసుకోవడం దురదృష్టకరమని,అన్నారు. కేంద్రం లో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ పార్లమెంట్లో బీసీ బిల్లు ప్రవేశ పెట్టాలని లేనియెడల బీసీల నుండి తీవ్ర వ్యతిరేకత ఎదుర్కోవాలి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిల పక్ష నాయకులు పారేపల్లి శేఖర్,నూకల సందీప్ రెడ్డి , బచ్చలకూరి ప్రకాష్,రాపోలు నరసయ్య,ధనుంజయ నాయుడు, సరికొప్పుల నాగేశ్వరరావు,తాళ్ళ సురేష్ రెడ్డి,ఆకారపు వెంకటేశ్వర్లు, గుర్రం మార్కండేయ,రాపోలు నవీన్,యామిని వీరయ్య,జంగిలి వెంకటేశ్వర్లు, రణపంగ నాగయ్య,కొదమగుండ్ల నాగేష్,సిరికొండ శ్రీను,వాసా పల్లయ్య,చిలక రాజు శ్రీను,జింకల భాస్కర్,పుల్ల రావు, తదితరులు పాల్గొన్నారు.

# సంఘటిత ఉద్యమం ద్వారానే రిజర్వేషన్లను పొందగలం

## సామాజిక కార్యకర్త కాటినేని శ్రీనివాసరావు

**పెనుబల్లి, అక్టోబర్ 18 (జనంసాక్షి)**
స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు కోసం శనివారం జరిగిన బీసీ బందులో బలహీనవర్గాల్లో ఉన్న బడబాగ్ని బయటపడిందని సామాజిక కార్యకర్త కాటినేని శ్రీనివాసరావు అభిప్రాయపడ్డారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా గూడుగట్టుకున్న ఆకాంక్ష వెల్లడయిందిఅని అన్నారు, వెనుకబడిన వర్గాలకు స్వాతంత్ర్య ఫలాలు అందని దాక్షగానే ఉన్నాయని అన్నారు, ఆదివాసీలు,దళితులు, బలహీన వర్గాలు తమ హక్కుల కోసం నిత్యం పోరాడాల్సి వస్తుందని, మనుగడ కోసం పోరాటం చేయాల్సి వస్తుందని అన్నారు, సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అసమానతలు కొట్టొచ్చి నట్టుగా కనబడుతున్నాయిఅని అన్నారు, విద్యా,ఉద్యోగాల్లో స్థానిక సంస్థల్లో,చట్టసభల్లో తమ వాటా కోసం ఉద్యమించాల్సి వస్తోందని, అవకాశాలు కొన్ని వర్గాలకే పరిమితమవుతున్నాయని అభిప్రాయపడ్డారు, పాలనతోపాటు సంపద కూడా కొన్ని వర్గాల చేతుల్లోనే కేంద్రీకృతం అవుతోందని అన్నారు, సంపద సృష్టించబడుతున్నా అసమాన పంపిణీ జరుగుతుందని, పేదలు - ధనికుల మధ్య అంతరాలు అఖాతంలా పెరిగిపోతున్నాయని తెలిపారు, స్వాతంత్ర్యం సిద్ధించి 78 ఏళ్ల తర్వాత బి సి లకు స్థానిక సంస్థల్లో, విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ల కోసం తెలంగాణా శాసనసభలో ఆమోదం పొందిన రెండు బిల్లులు చట్ట రూపం పొందలేకపోతున్నాయన్నారు, పార్లమెంట్లో ఆమోదం పొంది, రాజ్యాంగంలోని 9 వ షెడ్యూల్లో చేర్చితే తప్ప బి సి లకు 42 శాతం అమలు కావడం సాధ్యపడదన్నారు,ఇందుకు సంఘటిత ఉద్యమం తప్ప మరో మార్గం లేదన్నారు, మన ముందు అనేక అనుభవాలు ఉన్నాయని ఎస్ సి వర్గీకరణ, ప్రత్యేక తెలంగాణ సాధన కోసం సుదీర్ఘకాలం పోరాడాల్సి వచ్చిందని అన్నారు, పాలకులకు యాచిస్తే ఇచ్చే ఔదార్యం ఉండదన్నారు, అధికారం అనుభవిస్తున్న వర్గాలు ఉదారంగా తమ అధికారాన్ని వదులుకోవుఅని అన్నారు,ఇది చారిత్రక సత్యంఅని అన్నారు, విద్య , ఉద్యోగాల్లో బి సి లకు 27 శాతం రిజర్వేషన్ల అమలు కోసం ఆనాడు వి పి సింగ్ ప్రభుత్వం తన అధికారాన్ని వదులుకోవాల్సి వచ్చిందని గుర్తు చేశారు, నేడు అవే శక్తులు ఈ రిజర్వేషన్లను అడ్డుకుంటున్నాయని పేర్కొన్నారు,అందుకే 42 శాతం రిజర్వేషన్ల కోసం సంఘటిత రాజకీయ ఉద్యమాన్ని నిర్మించాల్సిన అవసరం ఉందని అన్నారు, పోరాడకపోతే ఈ బిల్లులు సుదీర్ఘకాలం కోల్డ్ స్టోరేజీలోనే ఉంటాయి, రాజకీయ పార్టీల్లో మనందరం అంతర్గతంగా పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు, డొంక తిరుగుడు, ద్వంద్వ వైఖరులు, ఇతరుల మీద విమర్శలకు తావివ్వకుండా స్పష్టమైన వైఖరి తీసుకునే విధంగా పార్టీలపై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు, బహిరంగంగా పాలకుల మీద ఉద్యమిస్తూనే అంతర్గతంగా పార్టీల్లో పోరాటం కూడా చేయాల్సి ఉందని అన్నారు, ఈ విధంగా ప్రతి ఒక్కరూ ద్విముఖ పోరాటం చేస్తే తప్ప ఈ బిల్లుల ఫలాలు వెనుకబడిన వర్గాలకు అందడం సాధ్యపడదని అభిప్రాయం వ్యక్తం చేశారు.



# రామన్నపేట లో బీసీ బంద్ సంపూర్ణం







**రామన్నపేట, అక్టోబర్ 18 (జనంసాక్షి):** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని తలపెట్టిన రాష్ట్ర వ్యాప్త బంద్ రామన్నపేట మండలంలో విజయవంతమైంది. వ్యాపారస్తులు స్వచ్ఛందంగా బంద్ నిర్వహించి బీసీల ఉద్యమానికి మద్దతు ఇచ్చారు. మండల కేంద్రంలో కాంగ్రెస్, సిపిఎం,సిపిఐ అఖిల పక్షాలు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఉదయం 6 గంటల నుండి దుకాణాలు బందు చేయించి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం జెండాలు పట్టుకొని మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. గ్రామాల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేటు పాఠశాలలు స్వచ్ఛందంగా బంద్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య, సిపిఐ మండల కార్యదర్శి ఉట్కూరి నర్సింహ,సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, కాంగ్రెస్ నాయకులు ఎండి జమీరుద్దీన్, గోదాసు పృథ్వీరాజ్, జెల్ల వెంకటేశం, వనం చంద్రశేఖర్, కూనూరు సాయికుమార్ గౌడ్ వివిధ పార్టీల నాయకులు బోయిని ఆనంద్, కందుల హనుమంతు, ఎర్ర రమేష్, గొరిగె సోములు,బొడ్డు సురేందర్, బొడ్డు శంకరయ్య, మునికుంట్ల లెనిన్,రచ్చ యాదగిరి, ఎండి అక్రమ్, కోట సుధాకర్, కల్లూరి నాగేష్, బావండ్లపల్లి బాలరాజు, పల్లె సత్యం తదితరులు పాల్గొన్నారు.

**రాష్ట్ర బంద్ లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు**

రామన్నపేట మండలంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని, విద్య, ఉపాధిలో బీసీ సబ్ ప్లాన్ కాంట్రాక్టుల్లో 42 శాతం వాటా హామీ ఇచ్చి మోసపూరిత వాగ్దానాలు చేసి అధికారంలోకి రావడం జరిగింది అధికారంలోకి వచ్చి 22 నెలలు గడిచిపోతున్న ఇప్పటివరకు ఏ ఒక్క హామీని అమలు చేయకుండా కాలయాపన చేస్తూ బీసీలను మోసం చేస్తుందని ఆరోపించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బందెల రాములు మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్, పున్న వెంకటేశం జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం, బద్దుల రమేష్, అంతటి రమేష్, ఎస్కే చాంద్ నాయకులు కూనూరు శ్రీనివాస్, పోతరాజు శంకరయ్య, మిర్యాల మల్లేశం, బొడ్డు అల్లయ్య, ఆవుల శ్రీధర్, గర్దాస్ విక్రమ్, గుండాల రాంబాబు, జెట్టి సైదులు, ఎండి ఆజాద్, ముక్కామల నరేందర్, బొడ్డుపల్లి రాజు, మోటి రవీందర్, బొలుగుల కృష్ణ, కేస వీరస్వామి, మోటి నరేష్, వంగాల యాదయ్య, వర్కల రమేష్, నల్ల సైదులు, ఎండి అంజద్, గట్టు శేఖర్, గట్టు నరేష్, గాదె శంకర్, నోముల శంకర్, రాము, నరేష్, రాజు, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

**రాష్ట్ర బంద్ లో పాల్గొన్న బిజెపి నాయకులు**

రామన్నపేట మండలంలో బిజెపి నకిరేకల్ ఇంచార్జ్ నకిరేకంటి మొగులయ్య బిజెపి మండల అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి బిసి డిక్లరేషన్లు లో భాగంగా బీసీలకు 42% రిజర్వేషన్ కల్పిస్తామని మోసపూరిత వాగ్దానాలు చేసి అధికారంలోకి రావడం జరిగిందన్నారు. అధికారంలో వచ్చిన కాడి నుంచి బీసీలను మభ్యపెడుతూ బీసీలను మోసం చేసే కుట్ర పన్నుతూ కాంగ్రెస్ పార్టీ రేవంత్ సర్కార్ అవలంబిస్తున్నటువంటి బీసీ వ్యతిరేక విధానాలని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు గడువు పూర్తి అయి రెండు సంవత్సరాలు కావస్తున్న ఇప్పటికీ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా మోసపూరిత హామీల తోటి బీసీలను 42% రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పి మభ్యపెడుతూ కాలం వెళ్లబుచ్చుతుంది తప్పితే ఈ కాంగ్రెస్ పార్టీకి బీసీల మీద ఎలాంటి చిత్తశుద్ధి లేదని అన్నారు. ఏ రోజుకైనా బీసీలకి న్యాయం చేసే పార్టీ బిజెపి పార్టీ మాత్రమే అని తెలిప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వనం అంజయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు దావనూరి వెంకటేష్ మండల ప్రధాన కార్యదర్శిలు జంగిలి సత్యనారాయణ బెజ్జంకి శివకుమార్ చారి మండల ఉపాధ్యక్షులు బట్టే రమేష్ మండల కార్యదర్శి రేపాక లింగస్వామి బిజెపి నాయకులు సంగిశెట్టి బాలరాజు, ఏనూతుల సురేష్, వావిళ్ళ సంతోష్, బొడ్డుపల్లి సైదులు, మేడి పరశురాం, కన్నెబోయిన నరేష్ కుమ్మరి సంఘం నాయకులు పూసుకూరి నాగరాజు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలను తొగిస్తున్న విద్యుత్ సిబ్బంది

### ట్రాన్స్ఫార్మర్ చుట్టు పిచ్చి మొక్కల తొలగింపు



**గుర్రంపోడ్, అక్టోబర్ 18(జనంసాక్షి) :** గుర్రంపోడు మండల కేంద్రంలోని ట్రాన్స్ఫార్మర్ల చుట్టూ పెరిగిన పిచ్చి మొక్కలను విద్యుత్ సిబ్బంది శనివారం తొలగించారు. విద్యుత్ ఏఈ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా బాటలో భాగంగా మండల కేంద్రంలో ట్రాన్స్ ఫార్మర్ల చుట్టూ పిచ్చి మొక్కలు పెరిగి అవి ట్రాన్స్ ఫార్మర్ తీగలకు తాకి విద్యుత్ సరఫరాకు అంతరాయం కల్గిస్తున్నాయి. అట్టి మొక్కలును మా విద్యుత్ సిబ్బందితో పూర్తిగా తీసివేయడం జరిగిందని అని అన్నారు. ఈ కార్యకర్మంలో లైన్ ఇన్స్పెక్టర్లు ప్రతాపడ్డి, పూలు సింగ్, అసిస్టెంట్ లైన్మెన్లు సైదులు, హరి ప్రసాద్, ఆర్టిటిజెన్ రవీంద్రాచారి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం పొంచి ఉన్న ప్రమాదం



**మాడ్గులపల్లి అక్టోబర్ 18 (జనంసాక్షి):** విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఎలాంటి విపత్తు సంభవిస్తుందోనని భయభ్రాంతులకు గురవుతున్నారు గ్రామ ప్రజలు. పూర్తి వివరాలలోకి వెళితే మాడ్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామ నడిబొడ్డులోని బొడ్రాయి పక్క విధిలో ఉన్నటువంటి విద్యుత్ తీగలు వేప చెట్టుకు అలుముకొని పోవడంతో వర్షాకాలంలో గాలివానులకు విద్యుత్ తీగలు ఒకదానికి ఒకటి తగలడంతో మంటలు చెల్లరేగుతున్నాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ నడిబొడ్డు లో ప్రమాదకరంగా వేపచెట్టు అనుకొని ఉన్న విద్యుత్ తీగలను చూసి ప్రజలు ఆందోళన చెందుతుండగా విద్యుత్ అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరించడం గమర్హహం. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రమాదకరంగా విద్యుత్ తీగలపై అలముకున్న వేప చెట్టును తొలగించి పొంచి ఉన్న ప్రమాదాన్ని నివారించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# కల్లూరులో బీసీ బంద్ విజయవంతం




**కల్లూరు అక్టోబర్ 18(జనం సాక్షి)** స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ వెంటనే అమలు చేయాలంటూ కల్లూరులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీసీ సంఘం నాయకులు, సిపిఎం, సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్, బి ఆర్ ఎస్, ,సిపిఐ పార్టీల ఆధ్వర్యంలో శనివారం కల్లూరు పట్టణ మెయిన్ సెంటర్లో రాస్తారోకో ధర్నా చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉదయం ఏడు గంటలకి పార్టీ కార్యకర్తలు నాయకులు బీసీ సామాజిక వర్గ ప్రజలు రోడ్డు మీదకు వచ్చి షాపులు బంద్ చేయించారు.ఈ సందర్భంగా రోడ్డుపై బేటాయించి రాస్తారోకో చేశారు. అనంతరం వీధుల్లో తిరుగుతూ షాపులు , పాఠశాలాలు బ్యాంకులు ,ప్రభుత్వ కార్యాలయాలు బంద్ చేయించారు. అనంతరం అదేవిధంగా సిపిఎం,.. సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ టిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో రాస్తారోకో చేసి షాపులు బంద్ చేయించారు. ఈ విధంగా రాజకీయ పార్టీలు వేరువేరుగా బీసీ బంద్ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి చంద్రరావు, , సంతాన వేణుగోపాలస్వామి ఆలయ కమిటీ చైర్మన్ ధారా రంగ, భాగం ప్రభాకర్ చౌదరి, మాజీ ఎంపీటీసీ అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, ఉబ్బన రాంబాబు,దామల సురేష్, ఖైర్ల కాంతారావు, బీసీ సంఘాల నాయకులు బొల్లం ఉపేందర్, బొడ్డు కృష్ణ, బొల్లం రామారావు, బొడ్డు తిరుపతరావు,కుంచాల వీరయ్య, కుంచాల గురవయ్య, ఎనుముల రాము యాదవ్, పెద్ద బోయిన రామ నరసింహారావు, పెద్ద బోయినశ్రీనివాసరావు, గుండ్ల రవీంద్ర, బొల్లం శంకర్ లింగాల మారేష్, పసుపులేటి శ్రీనివాసరావు సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ నాయకులు ఆవుకు వెంకటరెడ్డి, కే పుల్లారావు, సిపిఎం పార్టీ నాయకులు తన్నీరు కృష్ణార్జునారావు మాదాల వెంకటేశ్వరరావు బట్టు నరసింహారావు, సిపిఐ నాయకులు దామాల మైనార్టీ నాయకులు,షేక్ యాకూబ్ అలీ, షేక్ తురాబ్ అలీ, షేక్ ఉస్మాన్, , షేక్ బాజీ, మట్టా రామకృష్ణ,తోట సుబ్బారావు, తమ్మిశెట్టి దుర్గారావు,, కుసునూరు బాల నాగేశ్వరరావు, పొన్నూరు వెంకటేశ్వరరావు, జంగం నరసింహారావు, కంచపోగు ఉపేంద్ర, కొత్తపల్లి వీరేంద్ర, బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ లక్కినేని రఘు, మేకల కృష్ణ, పెద్ద బోయిన మల్లేశ్వరరావు, కొత్తపల్లి వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన బిసిల బంద్



**మిర్యాలగూడ, అక్టోబర్ 18,( జనంసాక్షి)** 42 శాతం బీసీ రిజర్వేషన్లు రాజ్యాంగ బద్ధంగా ఇవ్వాలన్న డిమాండ్ తో శనివారం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన బంద్ ఫర్ జస్టిస్ మిర్యాలగూడ నియోజకవర్గంలో విజయవంతంగా ముగిసింది. బీసీ సంఘాలు తలపెట్టిన ఈ బంద్ కు అన్ని రాజకీయ పక్షాలు మద్దతు పలకటంతో గ్రామ గ్రామాన బంద్ కొనసాగింది. మిర్యాలగూడ పట్టణంలో తెల్లవారుజామునే బీసీ సంఘాలతో పాటు కాంగ్రెస్,బిఆర్ఎస్, బిజెపి, వామపక్ష నేతలు ఆర్టీసీ డిపో వద్దకు చేరుకోవడంతో బస్సులు డిపోకే పరిమితమయ్యాయి. ఒక్క బస్సు కూడా కదలక పోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. విద్యాసంస్థలు వ్యాపార వాణిజ్య సముదాయాలు స్వచ్ఛందంగా మూసివేసి బంద్ కు సహకరించారు. ఆటోలు బైకులు మినహా రవాణా వ్యవస్థ స్తంభించిపోయింది. ప్రభుత్వ కార్యాలయాల వద్దకు చేరుకున్న నాయకులు వాటిని మూసి వేయించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కావాలంటూ ఏళ్లతరబడి సాగిస్తున్న పోరాటానికి కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో ఇచ్చినప్పటికీ, కొన్ని ఉన్నత వర్గాలకు చెందిన శక్తులు అడ్డుకొని కోర్టులకు వెళ్లి రిజర్వేషన్లు దక్కకుండా అడ్డుకున్నాయని, ఇది చాలా అన్యాయం అని అన్నారు. 42 శాతం రిజర్వేషన్లు దక్కించుకునే వరకు ప్రత్యేక తెలంగాణ కోసం జరిగిన ఉద్యమం తరహాలో పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు తిరుమలగిరి అశోక్, మహేష్ గౌడ్, బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్, పోగుల సైదులు గౌడ్, చేగొండి మురళి యాదవ్, బంటు రమేష్, దాసరాజు జయరాజు, బంటు కవిత, దుర్గయ్య, తదితరులు పాల్గొన్నారు.



# హనుమాన్ దీక్ష గోడపత్రిక ఆవిష్కరణ..

**చింతపల్లి, అక్టోబర్ 18 (జనంసాక్షి)** హనుమాన్ దీక్ష ఆధ్యాత్మిక భావాలను పెంపొందించడంతో పాటు ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూరుస్తుందని హనుమాన్ శక్తి జాగరణ రాష్ట్ర యువజన అధ్యక్షుడు బత్తుల పరమేష్ అన్నారు..శ్రీశ్రీ కేతవత్ జయరాం గురుస్వామి ఆదేశాల మేరకు చింతపల్లి మండల కేంద్రంలోని శ్రీ రాజ రాజేశ్వరి దేవాలయ ప్రాంగణంలో కార్తీక మాసన్ని పురస్కరించుకొని నిర్వహించే మండల దీక్ష నుగోడపత్రికలను శనివారం హనుమాన్ ఆలయంలో హనుమాన్ శక్తి జాగరణ రాష్ట్ర యువజన అధ్యక్షుడు బత్తుల పరమేష్,హనుమాన్ శక్తి జాగరణ జిల్లా కోశాధికారి గోడుగు శ్రీనయ్య యాదవ్, హనుమాన్ శక్తి జాగరణ మండల అధ్యక్షుడు కడారి రవి యాదవ్,ఆవిష్కరించారు.. ఆయన మాట్లాడుతూ ఈ నెల 23 నుంచి 26 వరకు హనుమాన్ మండల దీక్ష మాలధారణ ప్రారంభమవుతుందని తెలిపారు. మండలంలో ఉన్న అన్ని గ్రామాలలో హిందువులు హనుమాన్ దీక్ష 41 రోజులు వేసుకొని విజయవంతం చేయాలని కోరారు.అదేవిధంగా నవంబర్ 15న నల్లగొండ ఎన్జీ కాలేజీ గ్రౌండ్ లో లక్ష గలార్చన కార్యక్రమన్ని విజయవంతం చేయాలని కోరారు... చన్నీటి స్నానంతో రోగాలు దూరమవుతాయని, చెప్పులు లేకుండా నడవడంతో రక్తప్రసరణ మెరుగవుతుంది. ఏకభుక్తంతో శరీర ఆకృతిమారిపోయి సాత్విక ఆహారంతో రోగాలు దరిచేరవు. నేలపై నిద్రించడంతో వెన్నునొప్పి లాంటివి దూరమవుతాయి. నుదుటిపై చందనం ధరించడం ద్వారా నుదిటి మధ్యభాగంలో అతి సున్నితమైన నరాలకు చల్లదనాన్ని ఇస్తుందని తెలిపారు.హనుమాన్ దీక్ష స్వీకరిస్తే మనసు ప్రశాంతంగా ఉంటుంది. దైవ చింతనతో పాటు ఆరోగ్యంగా ఉండవచ్చు. అందరం సమానమని తెలిపి, ఆధ్యాత్మికతతో గడపడం సంతోషంగా వుంటుంది.ఈ కార్యక్రమంలో సోమరాజు ప్రదీప్,





కోమిరిశెట్టి వెంకటయ్య, కంచుకట్ల వినోద్, మల్లేష్, బాలకృష్ణ, సతీష్, కృష్ణ, అంజి, శివ, రమేష్, తదితరులు పాల్గొన్నారు..

బూర్గంపహాడ్ మండలంలో

# సంపూర్ణ బంద్

## బిసీ లకు అన్ని పార్టీల మద్దతుతో బంద్ ప్రశాంతం



**బూర్గంపహాడ్ అక్టోబర్ 18 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని తలపెట్టిన బంద్ ప్రశాంతంగా ముగిసింది. బీసీ వర్గంలో భారతదేశ వ్యాప్తంగా 102 అనగారిన కులాలు 62 శాతం అత్యధిక జనాభా కలిగి ఉన్నారు. బి సి లకు 42%రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్త బంద్ లో భాగంగా మండలంలో ఉన్న అన్ని పార్టీలు, వ్యాపారస్థులు, కార్పొరేట్ విద్యాసంస్థలు, ప్రభుత్వ విద్యాసంస్థలు స్వచ్ఛందంగా బంద్ ను పాటించి సంపూర్ణ మద్దతును తెలియచేసారు. బూర్గంపహాడ్ మండల కేంద్రం అంబేద్కర్ కూడలి లో బిసి సంఘ నాయకులు మాట్లాడుతూ బిసి ల న్యాయమైన డిమాండ్ పరిష్కారం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ... బిసి లకు సంపూర్ణ మద్దతు తెలియజేసిన అన్ని పార్టీలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి సి సంఘం జిల్లా అధ్యక్షులు మహంకాళి రామారావు, ఉపాధ్యక్షులు చంద్రరశేఖర్, ప్రధాన కార్యదర్శి బెజ్జంకి కనకాచారి, కార్యదర్శి కోటేశ్వరరావు, బీసీ సంఘ మండల అధ్యక్షులు దాసరి సాంబ, ఉపాధ్యక్షులు చిప్ప రాజు, సంఘ సభ్యులు, బిజెపి, కాంగ్రెస్, బి ఆర్, తెలుగ్నుదేశం, సిపిఐ, సిపిఎం, న్యూ డెమోక్రసీ, ఇతర పార్టీల మద్దతు తెలియజేశారు.



# 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలుకై తలపెట్టిన బీసీ బంద్ పాక్షికంగా విజయవంతం..!

○ బీసీలు తలపెట్టిన తెలంగాణ బంద్ ఎవరిపై పోరాటం.?

○ కేంద్ర ప్రభుత్వానికా..? లేక రాష్ట్ర ప్రభుత్వానికా.?

**పి.ఏ.పల్లి,అక్టోబర్ 18(జనంసాక్షి)** 42 శాతం బీసీ రిజర్వేషన్ల కొరకు రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన బీసీ బంద్ ఉమ్మడి పి.ఏ.పల్లి మండలం వ్యాప్తంగా పాక్షికంగా విజయవంతంయింది.కానీ బీసీ రిజర్వేషన్ల అమలుకై కాంగ్రెస్,బిజెపి,బిఆర్ఎస్,డిఎస్పి, సిపిఐ,సీపీఎం అన్ని రాజకీయ పార్టీలు మరియు ఎమార్పిస్ బీసీ బంద్ కు మద్దతు తెలపడంతో అసలు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చేవారు ఎవరని బీసీ బంద్ లో పాల్గొన్న కొంతమంది నాయకులు గుసగుసలాడుకుంటున్నారు.బీసీ బంద్ లో పాల్గొన్న కొంతమంది నాయకులలో ఆధిపత్య ధోరణి కనిపించింది.బీసీ బంద్ లో కొంతమంది ఓసి,ఎస్సీ,ఎస్టీ నాయకులు పాల్గొనడం కొసమెరుపు.!

# రహదారిపై అఖిలపక్ష నాయకుల ధర్నా..

## బీసీలకు న్యాయం జరిగే దాకా పోరాటం..



**చింతపల్లి, అక్టోబర్ 18(జనంసాక్షి)** బీసీలకు న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తామని అఖిలపక్ష నాయకులు అన్నారు..చింతపల్లి మండల కేంద్రంలో బీసీ రిజర్వేషన్ల పరిరక్షణే ధ్యేయంగా మండల కేంద్రంలో అఖిలపక్ష నాయకులు ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. దుకాణాలు బంద్ చేయించారు. అనంతరం హైదరాబాద్ నాగార్జునసాగర్ హైవే రోడ్డు పై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ బీసీలకు రిజర్వేషన్ల విషయంలో తీరని అన్యాయం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. బీసీలను అణగదొక్కుతూ, సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదగొద్దన్న ఉద్దేశంతో ప్రభుత్వం మోసం చేస్తోందని ఆరోపించారు. బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలుచేసేదాక పోరాటం చేస్తామని స్పష్టం చేశారు... ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు తదితరులు పాల్గొన్నారు..



# బేతెస్థ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్లు, దుస్తులు,నిత్యావసర సరుకులు పంపిణి

## దుర్గం ప్రభాకర్ కరుణశ్రీ

**నేరేడుచర్ల (జనంసాక్షి):** మున్సిపాల్టీ పరిధిలో రామాపురంలో ఇటీవల కాలంలో ప్రమాదవశత్తు కరెంట్ షార్ట్ సర్కుట్ తో శ్రీరాముల వెంకటేశ్వర్లు నాగమ్మ ల ఇల్లు అగ్ని కి ఆహుతై వస్తువులు, దుస్తులు,మొత్తం కాలి బూడిదై సుమారు ఒకటి యాభై లక్షల రూపాయల ఆస్తి నష్టం జరిగింది.,ఈ సందర్బంగా రాపోల్ నవీన్ మాట్లాడుతూ వీళ్ళు నిరుపేద కుటుంబం వారి యొక్క స్థితి గతులు చూసి హృదయం కలిచివేశిందని పేద కుటుంబం రెక్కడితేనే డొక్కాడుద్దని,చాలా విచారం వ్యక్తం చేశారు.ఆ రోజు శ్రీరాముల వెంకటేశ్వర్లు పాపను సూర్యాపేట హాస్టల్ లో చేర్పించడానికి వెళ్లగా భార్య శ్రీరాముల నాగమ్మ కూలి పనులకు వెళ్లిందని,వారికి నలుగురు సంతానం ఇద్దరు అబ్బాయిలు, ఇద్దరు అమ్మాయిలు చిన్న బాబు బజారులో పిల్లలతో ఆడుకుంటున్నారు. అనీ, దేవుని వలన ఎవరికీ ప్రాణ హాని జరుగలేదని అన్నారు.ఈవిషయం తెలుసుకున్న బేతెస్థ పౌండషన్ చైర్మన్ దుర్గం కరుణ శ్రీ ప్రభాకర్ దుప్పట్లు, దుస్తులు, బియ్యం,కిరాణా నిత్యావసర సరుకులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమం లో రాపోల్ నవీన్, మాతంగి పీటర్, బుడిగే నాగరాజు, పోలకట్ల ధర్మయ్య, తక్కెళ్ళ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# ఔషధాల అక్రమ,చట్టవిరుద్ధ కార్యకలాపాల సమాచారం ఇవ్వాలి

## టోల్ ఫ్రీ నెంబర్ 1800-599-6969 ఏర్పాటు

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** ప్రజారోగ్య పరిరక్షణ, ఔషధ తయారీ, వినియోగానికి సంబంధించిన అక్రమ కార్యాకలాపాలను నివారించేందుకు రాష్ట్ర ఔషధ నియంత్రణ పరిపాలన ఒక టోల్ ఫ్రీ నెంబర్ 1800-599-6969ను ఏర్పాటు చేసినట్లు ఉమ్మడి జిల్లా ఔషధ నియంత్రణ సహాయ సంచాలకులు వి.రవి కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ టోల్ ఫ్రీ నెంబర్ అన్ని పని దినాలలో ఉదయం10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటుందని తెలిపారు.ముఖ్యంగా నివాస, వాణిజ్య, పారిశ్రామిక ప్రాంతాలలో మత్తు కలిగించే, నార్కొటిక్ సంబంధిత ఔషధాల తయారీ, వినియోగం, ప్రిస్క్రిప్షన్ లేకుండా అవలంబన కలింగించే మందుల అమ్మకం, గర్భస్రావ కిట్లు, ఇతర నిషేదిత మందుల అమ్మకాలు, మందుల నాణ్యతపై సమాచారంను పైన పేర్కొనబడిన టోల్ ఫ్రీ నెంబరుకు అందించాలని కోరారు. ప్రజారోగ్య పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని,అందించిన సమాచారం పూర్తి గోప్యంగా ఉంటుందని తెలిపారు.

# కస్తూరిబా పాఠశాలలో విద్యార్థినిలచే మాక్ పోలింగ్



**తుంగతుర్తి అక్టోబర్ 18 (జనం సాక్షి)** మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలలో శనివారం విద్యార్థినిలు ఎన్నికలపై మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈ మేరకు ఎన్నికలను రిటర్నింగ్ అధికారి ఆధ్వర్యంలో విద్యార్థులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు ప్రజలు ఏ విధంగా ఓటు హక్కును వినియోగించుకుంటారో అనే విధానాన్ని విద్యార్థులు ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. కొందరు విద్యార్థులు ప్రజాప్రతినిధులుగా పోటీ చేయగా విద్యార్థులు ఓటరుగా వరుసలో నిలబడి తమకు నచ్చిన అభ్యర్థులకు ఓటు వేసి బాక్స్ లో వేశారు. అనంతరం ఓట్లను లెక్కించే విధానాన్ని రిటర్నింగ్ అధికారి విద్యార్థులకు ప్రత్యక్షంగా చూపించారు. ఈ మేరకు పాఠశాల ప్రత్యేక అధికారిని మాట్లాడుతూ విద్యార్థులు బాల్యంలోనే నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలన్నారు, ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలు తమకు నచ్చిన అభ్యర్థిని ఎన్నుకునే అవకాశం ఉందన్నారు, ప్రజాస్వామ్యంలో ఓటు యొక్క విలువను వివరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు





## ధాన్యంకొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### తహసిల్దార్ లాలూ నాయక్

దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసిల్దార్ ధరావత్ లాలూ నాయక్

**పెన్ పహాడ్, అక్టోబర్ 18 (జనం సాక్షి) :**
రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తాహసిల్దార్ ధరావత్ లాలు నాయక్ పిఎసిఎస్ చైర్మన్ వెన్న సీతారామరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. రైతులు దళారుల వద్ద ధాన్యాన్ని విక్రయించి నష్టపోవద్దని రాష్ట్ర ప్రభుత్వం అందించే మద్దతు ధరను ధాన్యం కొనుగోలు కేంద్రాలలో విక్రయించాలని అన్నారు. నిర్దేశించిన నాణ్యత ప్రయాణాల ప్రకారం కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చి విక్రయించినట్లయితే మద్దతు ధరతో పాటు సన్నధాన్యానికి ప్రభుత్వం అందించే బోనస్ 500 కూడా రైతులకు అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ బాణోతు అనిల్ కుమార్ సీఈవో సోమ్లా నాయక్ , అకౌంటెంట్ బచ్చులక్ష్మణ్,రైతులు జూలకంటి వెంకటరెడ్డి,తూముల ఇంద్రసేనారావు, రంగినేని లక్ష్మీకాంతరావు, రంగినేని విజయకుమార్, బాదే ధర్మ య్య, జగన్మోహన్ రెడ్డి , సిబ్బంది ఒగ్గు సైదులు ,రవీందర్ హమాలీ ఒగ్గు జానీ, ఒగ్గు నాగయ్య, కోట సైదులు,హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

## హైనా జాడలు కలకలం..

### ఫారెస్ట్ అధికారుల పరిశీలన



**భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 18 (జనం సాక్షి):**
మండల పరిధిలోని పిల్లయిపల్లి నుండి దేశముఖి గ్రామానికి వెళ్లే దారిలో ఉన్న బిఎస్సిపిఎల్ కంపెనీ పరిసర ప్రాంతంలో చిరుత పులి అడుగుల్లాంటి గుర్తులు కనిపించడంతో స్థానికుల్లో ఆందోళన నెలకొంది. సమాచారం అందుకున్న ఎస్ఐ భాస్కర్ రెడ్డి, అటవీ శాఖ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. పరిశీలనలో అవి చిరుత పులి అడుగులు కావని, హైనా (క్రూర జంతువు) అడుగులు అని గుర్తించారు. రాత్రి సమయంలో ఆ ప్రాంతం గుండా వెళ్ళే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు



## ఎల్ఓసీ చెక్కు అందజేత

**చౌటుప్పల్ అక్టోబర్ 18 (జనంసాక్షి)**
మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మున్సిపల్ పరిధిలోని 12వ వార్డుకు చెందిన గడ్డిపాటీ లక్ష్మీనారాయణకు సీఎం రిలీఫ్ ఫండ్ నుండి మంజూరైన లక్షా యాభై వేల రూపాయలు ఎల్ఓసీ చెక్కును కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రజానేత రాజగోపాల్ రెడ్డి ప్రజల సమస్యలను పరిష్కరించడంలో నిరంతరం కృషి చేస్తారని, పేదలకు సాయం చేయడంలో ఆయన ఎప్పుడూ ముందుంటారని తెలిపారు.
బిసి బంద్ ప్రశాంతం

## విద్యా,వ్యాపార వాణిజ్య సంస్థల కార్యకలాపాలు నిలిపివేత

### పాల్గొన్న అఖిలపక్ష పార్టీల నాయకులు ప్రజా సంఘాలు



**హాలియా జనంసాక్షి**
బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ ప్రశాంతంగా ముగిసింది. బంద్ సందర్భంగా శనివారం హాలియా పట్టణంలోని విద్యా వ్యాపార వాణిజ్య సంస్థలు బంద్ నిర్వహించాయి. అఖిలపక్ష పార్టీలు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ బీసీలకు జనాభా ప్రాతిపదికన 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ బిజెపి కాంగ్రెస్ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనకై జరిగిన రాష్ట్రవ్యాప్త బంద్ లో భాగంగా శనివారం జిల్లా రవాణా శాఖ కార్యాలయం ఎదుట భారత రాష్ట్ర సమితి ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, తుంగతుర్తి నియోజకవర్గ ఇంచార్జి గౌడిచర్ల సత్యనారాయణ గౌడ్, 13వ వార్డ్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి మహమ్మద్ రఫీ, జానకి రాములు ఆధ్వర్యంలో బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలకు రావాల్సిన 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసి, బీసీలకు న్యాయం జరిగే వరకు బీసీ జేఏసీ ఆధ్వర్యంలో పోరాటాన్ని ఉధృతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘ నాయకులు మల్లేష్, కోటి, రాజేష్, ముత్తయ్య, సతీష్, రామచంద్ర, వీరస్వామి, సునీత, విజయ, కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బిసి బంద్ ప్రశాంతం

### విద్యా,వ్యాపార వాణిజ్య సంస్థల కార్యకలాపాలు నిలిపివేత

### పాల్గొన్న అఖిలపక్ష పార్టీల నాయకులు ప్రజా సంఘాలు



**హాలియా (జనంసాక్షి):**
బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ ప్రశాంతంగా ముగిసింది. బంద్ సందర్భంగా శనివారం హాలియా పట్టణంలోని విద్యా వ్యాపార వాణిజ్య సంస్థలు బంద్ నిర్వహించాయి. అఖిలపక్ష పార్టీలు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ బీసీలకు జనాభా ప్రాతిపదికన 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ బిజెపి కాంగ్రెస్ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.



### బీసీల జనాభా అనుగుణంగా

## 42% రిజర్వేషన్లు అమలు చేయాలి



**చౌటుప్పల్ అక్టోబర్ 18 (జనంసాక్షి)**
తెలంగాణ రాష్ట్ర బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు శనివారం చౌటుప్పల్‌లో తెలంగాణ బంద్‌ను విజయవంతంగా నిర్వహించారు. బీసీలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు, రాజకీయ ప్రాతినిధ్యం, 42 శాతం రిజర్వేషన్ల అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ర్యాలీ నిర్వహించారు. స్వచ్ఛందంగా దుకాణాలను మూసివేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో రిజర్వేషన్లు వచ్చే వరకు పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ నాయకులు వీరమళ్ళ కార్తీక్ గౌడ్,చిలకల శ్రీనివాస్ యాదవ్,బండిగారి శ్రీధర్ గౌడ్, బొంగు జంగయ్య, మునుకుంట్ల సత్యనారాయణ,ఆదిముల శంకర్,సిలివేరు శ్రీను,బండిగారి వెంకట్,అన్నపోయిన సూర్య తదితరులు పాల్గొన్నారు.

## బిసి సంఘాల ఆధ్వర్యంలో బంద్ కార్యక్రమం



**చింతలపాలెం (జనంసాక్షి)**
దొండపాడు గ్రామంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని బీసీ సంఘాల ఆధ్వర్యంలో బంద్ నిర్వహించడం జరిగింది,ఈ బంద్ కార్యక్రమాల్లో దొండపాడు గ్రామంలోని అన్ని పార్టీల నాయకులు, బీసీ సంఘ నాయకులు,ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొని బంద్ ని విజయ వంతం చేయటం జరిగింది. ఈ బంద్ కి సహకరించిన దొండపాడు గ్రామ ప్రజలకు ఈ కార్యక్రమంలో పాల్గొన్న అన్ని కుల సంఘాల నాయకులకు బీసీ సంఘం తరపున ధన్యవాదాలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చింతలపాలెం మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ దొంగల కార్తీక్ యాదవ్,బట్టగిరి గిరిబాబు, పిన్ని శీను,మండల ఐఎన్టియుసి అధ్యక్షులు రవీంద్ర,మండల ఉపాధ్యక్షులు పిట్టల కాశయ్య,కోదాడ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ దొంగల నాగవేణు,మాజీ ఉప సర్పంచ్ రామిశెట్టి బాబురావు,మాజీ ఎంపీటీసీ తోట శేషు,ఎర్రపాటి సీతారా మయ్య రామిశెట్టి కాంతారావు పోటు నాగమల్లేశ్వరరావు రామిశెట్టి శేషయ్య,దాసరి కరుణాకర్, మురికిపూడి దనేశ్వర రావు,ఎలియాస్ ,ఆదినారాయణ,భూషయ్య,నన్నేపంగు శేఖర్,చంటిబాబు తదితరులు పాల్గొన్నారు.